క్లుప్తంగా

వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా శేఖర్

క్రోసూరు: వాసవీ క్లబ్ క్రోసూరు టౌన్ అధ్యక్షుడిగా గుగ్గిలం శేఖర్ ఏకగ్రీవంగా నియమితులైనట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తొమ్మండ్రు నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ మేరకు శేఖర్‌కు ప్రెసిడెంట్ కాలర్ వేసి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు చెప్పారు. శేఖర్‌ను పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించారు.

ఎంబీఏ విద్యార్థినికి ల్యాప్‌టాప్ బహూకరణ



పెదకూరపాడు: ప్రతిభ కలిగిన విద్యార్థులు చదుకొనేందుకు పేదరికం అడ్డుకారాదని వైఎస్సార్ సీపీ నేత, జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నెలకుదుటి వరప్రసాద్ తెలిపారు. ఎంబీఏ చదువుతున్న గోగులపాటి శ్రావణికి సోమవారం నెలకుదుటి వెంకట్రావు, చిలకమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు ఫణితేజ, కృష్ణతేజ సహాయంతో ఆయన ల్యాప్‌టాప్ బహూకరించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నసంతర్పణ

సత్తెనపల్లి: అన్నసంతర్పణ కోటి గోవుల దాన ఫలితంతో సమానమని హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు అన్నారు. సత్తెనపల్లి రూరల్ మండలంలోని అబ్బూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఆదరణ వృద్ధా ఆశ్రమంలోని వృద్ధులకు సోమవారం అన్నసంతర్పణ చేశారు. ఈ సందర్భంగా బుల్లిబాబు మాట్లాడుతూ దానం తీసుకున్న వారిని పూర్తిగా సంతృప్తి పరిచేది అన్నసంతర్పణ మాత్రమేనన్నారు. అన్నసంతర్పణ ఒక యజ్ఞం లా భావించాలనీ, ప్రేమ అంకితభావంతో వడ్డించి అన్న సంతర్పణ చేయడం ద్వారా మీకు ఎదుటి వారితో ఒక లోతైన బంధం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఫౌండే షన్ సభ్యులు రె.సురేష్, సోమశేఖర్, నిర్వాహకులు రిషిత ఉన్నారు.

సివిల్స్ విద్యార్థికి ఆర్థిక సాయం



పెదకూరపాడు: సివిల్స్‌కు సన్నద్ధమవుతున్న పెదకూరపాడుకు చెందిన షేక్ ఇమ్రాన్‌కు ఎన్ఆర్ఐ మాగులూరి భానుప్రకాష్ సోమవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేసేందుకు మాగులూరి ఫౌండేషన్ సహాయ సహకారాల్ని అందిస్తుందన్నారు. చదువు ద్వారానే మనిషి ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. ఇమ్రాన్ సివిల్స్ ర్యాంకు సాధించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

వైభవంగా ముత్యాలమ్మ తిరునాళ్ల

రాజుపాలెం: మండలంలోని అనుపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముత్యాలమ్మ తిరునాళ్లను శనివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి పొంగళ్లు పొంగించి, భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకుని, చీరాసారెలు సమర్పించారు. గ్రామంలోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. తిరుణాళ్ల సందర్భంగా ఆడపడుచులకు నూతన వస్త్రాలు, సారె చీరను పెట్టారు. గ్రామ నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. సాయంత్రం ఏర్పాటు చేసిన తిరుణాళ్లలో ఏర్పాటు చేసిన ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ ఎస్‌కే.షఫీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అ‘పూర్వ’కలయిక



అచ్చంపేట: స్థానిక శ్రీ తుమ్మేపల్లి శ్రీరాములు జిల్లా పరిషత్ హైస్కూలులో ఆదివారం 1998–99 టెన్త్ బ్యాచ్ విద్యార్థులంతా కలుసుకున్నారు. చదువులు చెప్పిన గురువులను తలుచుకున్నారు. ప్రేమాభిమానాలతో ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. రూ.3.5లక్షలతో నిర్మించిన మధ్యాహ్న భోజన పథకం వంటగదిని విరాళంగా ప్రధానోపాధ్యాయుడు వి.లక్ష్మీనారాయణకు అప్పగించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాపిరెడ్డి, కోటిలింగం, అప్పారావు, మురళి, రాజేష్, చంద్ర, నరసింహారావు, జయలక్ష్మి, రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి, హుస్సేన్, రంగా, శ్రీను, ధనంజయ రావు, జ్యోతి, ప్రసన్న, గాంధీ, అంకమ్మరావు, కిశోర్, కుమార్ పాల్గొన్నారు.

బంధాలు బలపడేందుకే వేడుకలు

- సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య
- నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఆటల పోటీలు దోహదం
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న సీనియర్ న్యాయవాది

సత్తెనపల్లి: బంధాలు బలపడేందుకే వేడుకలు, మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు ప్రజల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఆటల పోటీలు దోహదపడతాయని సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం స్థానిక శాలివాహన నగర్‌లో పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజానాట్యమండలి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ఆటల పోటీల ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు డీవైఎఫ్ఐ మాజీ నాయకుడు ఎం హరిపోతరాజు అధ్యక్షత వహించారు. పాములయ్య మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతికి తూట్లు పొడిచే సంస్కృతి ముందుకు తీసుకొస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ప్రజాతంత్ర సంఘాల ఆధ్వర్యంలో ప్రజల్లో ఐక్యతను పెంపొందించేందుకు ఈ ఆటల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఐద్వా పట్టణ ఉపాధ్యక్షుడు ధరణికోట విమల, పీఎస్‌వికె కన్వీనర్ పొట్టి సూర్య ప్రకాశరావులు మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన ఆటలలో 100 మంది మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు. ముగ్గుల ముగ్గుల పోటీల్లో ఆరేపల్లి జయలక్ష్మి, పెద్దల మ్యూజికల్ చైర్ లో సెగ్గం భార్గవి, పిల్లల మ్యూజికల్ చైర్ లోఎ రాహిణి, పిల్లల రన్నింగ్ లో ఎం అంకమ్మరావు, పెద్దల రన్నింగ్ లో ఎన్ సందీప్, కుండ కొట్టుడులో గొట్టం అభి, లెమన్ అండ్ స్పూన్ లో కె గాయత్రిలు ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులను పొందారు. ముగ్గుల పోటీలలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధా నం చేయగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులను, మిగిలిన ఆటల అన్నింటిలోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలకు ఇంజం శాంతి, అవ్వారు శిరీషలు న్యాయ నిర్ణీతలుగా వ్యవ హరించారు. మంద సైదేశ్వర రావు, కంబాల పెద వెంకయ్య, గొట్టం అభి, సిగ్గం నరేష్, సిగ్గం శ్రీనివాసరావు కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో డీవై ఎఫ్ఐ డివిజన్ నాయకుడు జడ రాజ్ కుమార్, ఐద్వా పట్టణ అధ్యక్షులు మునగా జ్యోతి, ఎం రమా కుమారి, కౌలు రైతు సంఘం నాయకులు పెండ్యాల మహేష్, యర్రంశెట్టి వెంకట్రావు పాల్గొన్నారు.

మహిళలకు బహుమతులు పంపిణీ

రాజుపాలెం: మండలంలోని దేవరంపాడులో వైఎస్సార్ సంక్రాంతి గ్రామీణ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతీ మహిళకు సంక్రాంతి పండుగ రోజున రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పంపిణీ బహుమతులను వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం ఇంటింటా తిరిగి పంపిణీ చేశారు. గ్రామంలో 52 మంది ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. అందరికి స్టీల్ బాక్సులను అందజేశారు. కార్యక్రమంలో దేవరంపాడు దేవస్థానం కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య, సర్పంచ్ పత్తిపాటి దీనమ్మకోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ శ్యామకూరి శ్రీనివాసరావు, కుప్పాల పిచ్చియ్య పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

ముప్పాళ్ళ: తెలుగువారి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిర్వహించే సంక్రాంతి పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోను సంక్రాంతి సంబరాలు జరిగాయి. హరిదాసు సంకీర్తనలతో పాటుగా ముంగిళ్లను అందమైన రంగవల్లులతో సుందరంగా తీర్చిదిద్దారు. తెలుగు వారి సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా యువకులు పంచ ధరించి గ్రామాల్లో సందడి చేశారు. పలు గ్రామాల్లో పండుగను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు, స్లో సైక్లింగ్, చిన్నారులకు లెమన్ అండ్ స్పూన్ లాంటి ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పండుగ వేడుకల్లో భాగంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కనుమ పండుగను నిర్వహించారు.

ఘనంగా సంక్రాంతి, కనుమ పర్వదిన వేడుకలు

సత్తెనపల్లి: పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం సంక్రాంతి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇండ్ల ముందు రంగవల్లులు దిద్ది, గొబ్బెమ్మలు పెట్టారు. హరిదాసులకు మహిళలు మోయనం అందించారు. నూతన వస్త్రా లు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సోమవారం కనుమ పర్వదిన వేడుకలను పురస్క రించుకుని గోమాతకు, పశువులకు పూజలు చేశారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గోసంరక్షణ శాలలో కనుమ పండుగ సందర్భంగా గో సేవ, గోపూజ నిర్వహించారు. గోమాతకు నమస్కరించి ప్రదక్షిణలు చేశారు. గోవులకు ఆహారాన్ని అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన గో సంరక్షణ శాల అధ్యక్షుడు శింగరి మధుసూదన్ రావు, గోశాల అధ్యక్షుడు మాడ నాగ రమేష్ ఏర్పాట్ల ను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పెరుమాళ్ళ లక్ష్మీశివనారాయణ, కాపుక్రింది శ్రీవెంకటరత్నం, దివ్వెల శ్రీనివాసరావు, దేవరశెట్టి రవికుమార్, తదితరులు ఉన్నారు.

ఆనందోత్సాహాలతో సంక్రాంతి, కనుమ వేడుకలు

అమరావతి: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సహాలతో జరుపుకున్నారు. అమరారామంలో అమరేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామోత్సవం నిర్వహించారు.కనుమ పండుగ సందర్భంగా సోమవారం గోపూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు తొలుత అమరేశ్వరుని శేష వస్త్రాన్ని గోమాతకు సమర్పించారు. అనంతరం పసుపుకుంకుమలతో, పూలమాలలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

- మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని మల్లాదిలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. 60మందికి పైగా పాల్గొని రంగవల్లుల్ని తీర్చిదిద్దారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు మాజీ ఎంపీపీ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు, గ్రామ మాజీ సర్పంచి భవిరిశెట్టి హనుమంతరావు బహుమతుల్ని అందించారు. వైఎస్సార్ సీపీ నాయకులు వెంపా వాసు, భవిరిశెట్టి సాంబశివరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సంక్రాంతి పర్వదినం

నకరికల్లు: సంక్రాంతి పర్వదినాన్ని మండలంలోని పలుగ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలోను, దేచవరం, గుండ్లపల్లి గ్రామాల్లోని శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానంలోను, నర్సింగపాడులోని శ్రీకాశీవిశ్వేశ్వరాలయం, నకరికల్లులోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయం, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయం, చేజర్లలోని శ్రీకపోతేశ్వరస్వామి ఆలయం, పలుగ్రామాల్లోని ప్రముఖ ఆలయాల్లో విశేషపూజల్లో పాల్గొన్న భక్తులు మొక్కులు చెల్లించారు. ఆయా ఆలయల్లో నిర్వహించిన స్వామివార్ల కల్యాణవేడుకలను తిలకించి, గ్రామోత్సవాల్లో పాల్గొని పరవశించిపోయారు.

హరిదాసులకు కానుకల సమర్పణ...

సంక్రాంతి మాసం ప్రారంభం కాగానే హరినామకీర్తనలతో తెల్లవారు ఝామునే మన ముంగిటకు వచ్చే హరిదాసులకు ప్రత్యేక స్థానం ఉంది. సంక్రాంతి మాసంతం స్వామివారి నామస్మరణలతో భక్తులను పరవశింపజేసే హరిదాసులకు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో కానుకలను అందజేస్తారు.



ముగ్గుల పోటీల్లో తల పడుతున్న మహిళలు



అమరావతిలో అమరేశ్వరునికి పండుగ సేవ



అమరావతి ఆలయంలో కనుమనాడు గోపూజ



పట్టణంలోని గోశాలలో గోవులకు ఆహారం అందిస్తున్న ఆర్యవైశ్యులు

ఎస్సీ, ఎస్టీ సెల్ జిల్లా కమిటీ సభ్యుడు బాబుకు సత్కారం



యాసారపు బాబును సత్కరిస్తున్న సదనం హరి, నాయకులు

సత్తెనపల్లి: ఎస్సీ, ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడిగా నూతనంగా నియమితులైన యాసారపు బాబును హరి మిత్రమండలి ఆధ్వర్యంలో పట్టణంలోని లక్కరాజు గార్లపాడు బస్‌స్టాప్ సెంటర్‌లో గల డ్రీమ్ హోమ్ ఇంజినీర్స్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. హరి మిత్ర మండలి అధ్యక్షుడు సదనం హరి మాట్లాడుతూ యాసారపు. బాబు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీ సెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడిగా నియమితులైనందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం పూలమాలలు,దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకుడు గరికపాటి. రవికుమార్, నాయకులు పెండెం బాబురావు, తోట లక్ష్మీ నారాయణ, తోట స్వామి, సిరిగిరి వెంకట్రావు, తుమ్మల వెంకటేశ్వరరావు, సెగ్గెం వెంకటేశ్వరరావు, గంట ఏసుబాబు, గొల్లపల్లి రాము, మధు, తదితరులు ఉన్నారు.

స్వామియే శరణం అయ్యప్ప

అచ్చంపేట: మకర సంక్రాంతి సందర్భంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలు అమ్మ మణికంఠ అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయస్వామి విగ్రహ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం మకర జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా శివాలయం నుంచి అయ్యప్ప భక్తులు స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో ఊరేగింపుగా ఆంజనేయస్వామి విగ్రహం వద్దకు చేరుకున్నారు. తొమ్మిది రకాల పూజా ద్రవ్యాలతో అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించారు. ధరణికోటకు చెందిన వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వట్టికుంట శేషగిరిరావు సాయంత్రం 6.45 గంటలకు మకర జ్యోతిని వెలిగించారు. సుమారు గంటపాటు భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్త సమాజ సభ్యులు సూదా సదాశివరావు, అందెల కోటేశ్వరరావు, గందన బోయిన రామచంద్రరావు, తిమ్మిశెట్టి రాంబాబు, అమ్మన్న, వంకాయలపాటి ఆచారి, గడ్డం నరసింహారావు పాల్గొన్నారు.

క్రోసూరులో...

సంక్రాంతి పురస్కరించుకుని స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం ఎదుట ఆదివారం క్రోసూరు అయ్యప్ప సేవాసమితి మకరజ్యోతిని నిర్వహించింది. కార్యక్రమానికి వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వట్టికుంట శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అయ్యప్ప మాలధారుల సద్ది కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఆయన్ను సేవా సమితి కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఏసు బోధనలు శిరోధార్యం



ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే

అమరావతి: సర్వ మానవాళి క్రీస్తు బోధనలు ఆచరిస్తూ ఆయన మార్గంలో పయనించడం శిరోధార్యం అని పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు పేర్కొన్నారు. స్థానిక పట్నం మాలపల్లి ఆంధ్రా ఇవాంజికల్ లూథరన్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన యోహాన్ లూథరన్ దేవాలయ వార్షికోత్సవంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఫాదర్ పాల్‌బాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ క్రీస్తు ప్రపంచ మానవాళిని వారి పాపాల నుంచి రక్షించడానికి భూలోకానికి వచ్చాడని తెలిపారు. తన సందేశాలతో మానవాళిని అసత్యం నుంచి సత్యం వైపునకు, అంధకారం నుంచి వెలుగు వైపునకు, మరణం నుంచి నిత్య జీవం వైపునకు నడిపించాడని తెలిపారు. పట్నం మాలపల్లి ఆంధ్రా ఇవాంజికల్ లూథరన్ సంఘం చర్చి నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సంఘ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని ఎమ్మెల్యే శంకరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘపెద్దలు, పెద్దఎత్తున క్రీస్తు ఆరాధకులు పాల్గొన్నారు.


విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి




విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంపీటీసీ నిత్య ప్రియదర్శిని ధర్మరాజు

సత్తెనపల్లి: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీటీసీ సభ్యురాలు నిత్య ప్రియదర్శని ధర్మరాజు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి, ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సత్తెనపల్లి డివిజన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వావిలాల్ నగర్ పాఠశాల నందు 15 సంవత్సరాల విద్యార్థులకు రాజుపాలెం నవోదయ పాఠశాల డైరెక్టర్ పత్తి రామారావు సహకారంతో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. నిత్య ప్రియదర్శని ధర్మరాజు మాట్లాడుతూ పిల్లలకు ఆట విడుపుగా పోటీలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. రోటరీ క్లబ్ జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగసాయి ప్రసాద్ మాట్లాడుతూ పోటీల నిర్వహణకు సహకారం అందించిన నవోదయ పాఠశాల రాజుపాలెం డైరెక్టర్ రామారావు కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ స్థానం పవదారిని, ద్వితీయ స్థానం పూజ, తృతీయ స్థానం గుణ సాధించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ స్వామినాథన్ బాలసుబ్రమణ్యం, డైరెక్టర్ సరికొండ రమాదేవి, ఉపసర్పంచ్ ఉదయరాజు జ్యోతిలక్ష్మి, నాయకులు రవిచంద్రన్ ధనలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు తుమ్మల వెంకటేష్, ఆవులమంద కమలాకర్, పవన్ కళ్యాణ్, లావణ్య, శ్రీధర్ బాబు, భాస్కర్, కాలనీ సభ్యులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

స్వర్ణ కవచ, చందన అలంకారంలో శ్రీవారు



స్వర్ణ కవచ అలంకరణలో శ్రీవారు



చందన అలంకరణలో శ్రీవారు

సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వడ్డవల్లి శ్రీ రామాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారిని స్వర్ణకవచ అలంకరణ చేశారు. రైల్వే స్టేషన్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారిని ఆదివారం చందన అలంకరణ చేశారు. అలాగే గడియారి స్తంభం సెంటర్‌లోని రామాలయం, తదితర ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సనాతన ధర్మం సంప్రదాయాలకు పెద్దపీట

సత్తెనపల్లి: సనాతన ధర్మం కాపాడుటలోను, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న డాక్టర్ జి.శ్రీధర్ వీరి ధర్మపత్నీ డాక్టర్ ప్రశాంతిలు అభినందనీయులని విశ్రాంత ఉపాధ్యాయుడు, యోగా గురువు జే.పి.ఎస్ శాస్త్రి అన్నారు. పట్టణంలోని డాక్టర్ ప్రశాంతి తన ఇంటిలో ఏర్పాటు చేసిన ‘బొమ్మల కొలువును’ సనాతన ధర్మ పరిరక్షణ బృందం సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జే.పి.ఎస్ శాస్త్రి మాట్లాడుతూ వైద్య వృత్తిలో నిరంతరం బిజీగా ఉండే కుటుంబం డాక్టర్ జి.చంద్రశేఖర్ కుటుంబమని, యావత్తు కుటుంబములో నలుగురు సత్తెనపల్లి పట్టణంలో వైద్య వృత్తిని కొనసాగించటమే కాక విలువలతో కూడిన వైద్యం అందించే పేరు ప్రఖ్యాతులు ఉన్న కుటుంబం అని కొనియాడారు. డాక్టర్ ప్రశాంతి వైద్య వృత్తిలో బిజీగా ఉంటూనే మన సనాతన ధర్మం కాపాడుటలో, మన సంస్కృతి, సంప్రదాయలకు పెద్ద పీట వేస్తూ ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి అత్యంత సుందరంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయడాన్ని ప్రతి ఒక్కరు ఆమెను అభినందింస్తున్నారన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ డాక్టర్ యావత్తు కుటుంబం చేసిన కృషి వల్ల సమాజానికి పండుగ అంటే కేవలం పిండి వంటలే కాదు, ప్రతి పండుగలో ప్రకృతితో మమేకమైన విషయాలు, ఇప్పటి సమాజానికి ఎప్పటినుంచో మన పెద్దలు కాపాడు తున్న సనాతన ధర్మం యొక్క విశిష్టత ను ఈ బొమ్మల కొలువు ద్వారా నేటి తరానికి అందించటమే కాక, చరిత్ర ను బొమ్మల కొలువు రూపంలో వీరు ఏర్పాటు చేయడం వల్ల చిన్న పిల్లలకు అతి తక్కువ సమయంలో వారికి జీవితాంతం చరిత్ర వీరి మదిలో నిలుస్తోందన్నారు.

భక్తిశ్రద్ధలతో గోదాదేవి కల్యాణం



గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుల బృందం

సత్తెనపల్లి: పట్టణంలోని ఐదు లాంతర్ల సెంటర్ లో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి గోదాదేవి కల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రొంపిచర్ల ఆంజనేయచార్యులు నేతృత్వంలో అర్చకుల బృందం వేదమంత్రోచ్చరణ మధ్య కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వ హించారు. ఈ కల్యాణ మహోత్సవానికి మున్సిపల్ చైర్పర్సన్ చలంచర్ల లక్ష్మీ తులసి, ఆమె భర్త సాంబశివరావు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణం తిలకించారు. కల్యాణానికి శాశ్వత శాశ్వత దాతగా దేవతి సుబ్బారావు (మెమంటో)వ్యవహరించారు. ఆలయ ఈఓ వెంకటేశ్వరరెడ్డి, దేవతి సుబ్బారావు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



అచ్చంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరరావు

అచ్చంపేట: కులాలు, మతాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే సీఎం జగన్‌మోహనరెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. స్థానిక జెడ్పీ అతిథి గృహంలో సోమవారం గృహ సారథుల నియామకంపై సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలందరికీ మంచి చేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ప్రభుత్వానికీ, ప్రజలకు వారధులుగా గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పని చేయాలని చెప్పారు. త్వరలో గృహ సారథుల్ని నియమించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజల్ని సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే చెప్పారు. అచ్చంపేట మండల సచివాలయాల కన్వీనర్ల అధ్యక్షునికి సంగారెడ్డి రామకృష్ణారెడ్డిని నియమిస్తున్నట్లు తెలిపారు. స్వార్థ ప్రయోజనాల్ని విడనాడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సమస్యలున్నచోట అధికారులతో సంప్రదించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ సీహెచ్‌ఎస్సార్కే సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ గంగసాని బాబు, వ్యవసాయ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, సర్పంచ్ కంబాల వీరబాబు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి చిన్న యల్లమందయ్య, పార్టీ టౌన్ కన్వీనర్ షేక్ సైదావలి, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కరీముల్లా, జాని పాల్గొన్నారు.

పేదలకు మేలు చేసేందుకే గృహ సారథుల నియామకం

అమరావతి: పేదలకు మరింత మేలు చేసేందుకు వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో కలసి పని చేసేందుకు గృహ సారథుల వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు తెలిపారు. స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూలులో సోమవారం గృహ సారథుల నియామక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మంగిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సీఎం వై.ఎస్. జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ప్రతి 50 ఇళ్లకు ఇద్దరు గృహ సారథుల్ని నియమిస్తున్నామని, అందులో ఒక మహిళకు అవకాశం ఇస్తున్నామని తెలిపారు. గృహ సారథులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా అందని వారుంటే అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పరిపాలన సాగిస్తున్న జగన్‌మోహనరెడ్డిని ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు గృహ సారథులు అలుపెరుగని సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ కోట హరిబాబు, క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలా లక్ష్మీ నరసింహారావు, జెడ్పీటీసీ సభ్యురాలు కరుణకుమారి, జెడ్పీ కో–ఆప్షన్ మెంబర్ షేక్ హుష్మీ, అమరావతి సర్పంచ్ రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు మంగిశెట్టి కోటేశ్వరరావు, నిమ్మా విజయసాగరబాబు, ఆళ్ల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజల్లో తీసుకెళ్లాలి

క్రోసూరు: మూడున్నర సంవత్సరాలుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెదకూరపాడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లదేనని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. క్రోసూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సచివాలయ కన్వీనర్ల నియామక సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని వివరించాలని చెప్పారు. ఈ సందర్భంగా క్రోసూరు మండల సచివాలయ కన్వీనర్‌గా సయ్యద్ అబ్దుల్‌రహీంను నియమించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లా చందమామ, ఉప సర్పంచ్ షేక్ మస్తాన్, ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు షేక్ జమీలా, జూనియర్ వెంకట్రావు, గార్లపాటి దాసు, క్రోసూరు మండల పార్టీ కన్వీనర్ వెలది అప్పారావు, పాశంశ్రీనివాసరెడ్డి, తిప్పిరెడ్డిఅ ప్పిరెడ్డి, అనుముల కోటిరెడ్డి, నారు శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ నాయకులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయండి

పెదకూరపాడు: వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సూచించారు. పెదకూరపాడులోని పంచాయితీరాజ్ భవనంలో సోమవారం రాత్రి గృహసారథుల నియామకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 72 సచివాలయాలకు కన్వీనర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ నెల 20వ తేదీలోపు గృహ సారథుల్ని కూడా నియమిస్తామని చెప్పారు.

నేడు నాగవరంలో గడప గడపకు మన ప్రభుత్వం

క్రోసూరు: మండలంలోని నాగవరంలో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి దర్శి వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.